ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి
# 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్ హిల్స్, హైదరాబాద్ -500 004

## పత్రికా ప్రకటన

అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, తలారి చెరువు వద్ద గల ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పాదక సంస్థ (ఎపిజెన్ కో) యొక్క400 మె. వా. సామర్థ్యం గల సౌర విద్యుత్ కేంద్రం ద్వారా మార్చి, 2019 నుండి ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ధరను యూనిట్ కు రూ. 2.95 గా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయించింది. ఈ ధర, జులై, 2016 నుండి లభ్యమైన ఎన్టిపిసి, ఎన్పీ కుంట, అనంతపురం 250 మె. వా. విద్యుత్ ధర యూనిట్ కు రూ. 5.96 కంటే మరియు ఎన్టిపిసి 250 మె. వా. కడప సౌర పార్కు విద్యుత్ ధర అయిన రూ. 3.15 (యూనిట్ కు) కంటే కూడా చాల తక్కువ.

మండలి, ట్యారిఫ్ ప్రతిపాదన లేని వివిధ అంశాలను, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి, సి.ఇ.ఆర్.సి యొక్క మరియు లభ్యతలో నున్న ఇతర ప్రమాణాలతో సునిశిత పరిశీలన చేయడం కారణంగా, బిడ్డింగ్ ద్వారా వచ్చిన విద్యుత్ ధరలకు ధీటుగా ఉన్న ఈ సరసమైన ధర నిర్ణయించడం సాధ్యమయింది.

22 అక్టోబర్ 2020 మండలి విడుదల చేసిన ఉత్తర్వు ప్రకారం సౌర విద్యుత్ కేంద్రం స్థాపించుటకు కావలసిన భూమికి లీజు వసూలు చేస్తూ, విద్యుత్ కొనుగోలు ఒప్పంద పరిమితి కాలం ముగిసిన తర్వాత భూమి ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ యొక్క అధీనం/యాజమాన్యం లోనే ఉంటున్న కారణంగా, భూమి కొనుగోలు ధరను విద్యుత్ ధర (ట్యారిఫ్) నిర్ణయించుటకు ఒక భాగంగా తీసుకోవడాన్ని కమిషన్ త్రోసిపుచ్చింది.

అదేవిధంగా మండలి యొక్క సునిశిత పరిశీలనలో సౌర విద్యుత్ కేంద్ర నిర్వహణ మరమ్మత్తుల (ఓ&ఎమ్) ఖర్చుల అవసరత మరియు వాటిని సంవత్సరం వెంబడి సంవత్సరానికి నిర్ణయించే హెచ్చుపేతలు ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం లేవని తేలింది. అందువలన మండలి ఈ ఖర్చుల అవసరతలను నిర్ణయించడం లో బిడ్డింగ్ ద్వారా మొదటి 5 సంవత్సరాలకు రాబట్టబడిన ఓ&ఎమ్ ఖర్చుల ప్రామాణికంగానే మిగతా 20 సంవత్సరాల ఒప్పంద కాలవ్యవధికి సంబంధించిన ఓ&ఎమ్ ఖర్చుల అవసరతను తీసుకోవాలని ఆదేశించింది.

డిస్కంలు, 2017 వ సంవత్సరంలో నాటి ప్రభుత్వ హయాంలో ఎపిజెన్ కో మరియు ఏపిఎస్పిసిఎల్ ప్రతిపాదించిన ప్రకారం, ఈ ప్రాజెక్ట్ యొక్క విద్యుత్ ధరను యూనిట్ కు రూ. 3.57 గా

నిర్ణయించాలని మండలిని కోరాయి. ఈ అభ్యర్ధన మండలి పరిశీలనలో ఉండగానే మార్చి, 2019 లో ఈ విద్యుత్ కేంద్రం ఉత్పత్తి ప్రారంభించింది. మండలి, తాను నిర్ణయించిన యూనిట్ ధర రూ.2.95 మార్చి, 2019 నుండి అమలుచేయాలని ఆదేశించిన కారణంగా ఇప్పటి వరకు డిస్కంలు చెల్లించిన మొత్తం లో సుమారు రూ 60 కోట్లు తిరిగి పొందుతాయి. అంతే కాకుండా ఈ తక్కువ ధర కారణంగా ఒప్పంద కాలం మొత్తానికి రూ. 1043.13 కోట్లు డిస్కంలకు ఆదా అవుతుంది.

తేదీ: 26-10-2020

స్థలం: హైదరాబాద్

కమీషన్ సెక్రటరీ